# ఆదికాండము 46వ అధ్యాయము

## యాకోబుకు దేవుని వాగ్దానము – అతడు ఐగుప్తుకు రాక

అప్పుడు ఇశ్రాయేలు తనకు కలిగినదంతయు తీసికొని ప్రయాణమై బెయేర్షెబాకు వచ్చి తన తండ్రియైన ఇస్సాకు దేవునికి బలుల నర్పించెను. 2 అప్పుడు రాత్రి దర్శనములయందు దేవుడు– యాకోబూ యాకోబూ అని ఇశ్రాయేలును పిలిచెను. అందుకతడు– చిత్తము ప్రభువా అనెను. 3 ఆయన–నేనే దేవుడను, నీ తండ్రి దేవుడను, ఐగుప్తునకు వెళ్లుటకు భయపడకుము, అక్కడ నిన్ను గొప్ప జనముగా చేసెదను. 4 నేను ఐగుప్తునకు నీతోగూడ వచ్చెదను, అంతేకాదు నేను నిశ్చయముగా నిన్ను తిరిగి తీసికొని వచ్చెదను, యోసేపు నీ కన్నుల మీద తన చెయ్యియుంచునని సెలవియ్యగా 5 యాకోబు లేచి బెయేర్షెబా నుండి వెళ్ళెను. ఫరో అతని నెక్కించి తీసికొని వచ్చుటకు పంపిన బండ్లమీద ఇశ్రాయేలు కుమారులు తమ తండ్రియైన యాకోబును తమ పిల్లలను తమ భార్యలను ఎక్కించిరి. 6 వారు, అనగా యాకోబును అతని యావత్తు సంతానమును, తమ పశువులను తాము కనానులో సంపాదించిన సంపద యావత్తును తీసికొని ఐగుప్తునకు వచ్చిరి. 7 అతడు తన కుమారులను తన కుమారుల కుమారులను తన కుమార్తెలను తన కుమారుల కుమార్తెలను తన యావత్తు సంతానమును ఐగుప్తునకు తనతోకూడ తీసికొనివచ్చెను.

**Chapter 46 :*God's promises to Jacob*.** 46:1 And Israel took his journey with all that he had, and came to Beer-sheba, and offered sacrifices unto the God of his father Isaac. 46:2 And God spake unto Israel in the visions of the night, and said, Jacob, Jacob. And he said, Here *am* I. 46:3 And he said, I *am* God, the God of thy father: fear not to go down into Egypt; for I will there make of thee a great nation: 46:4 I will go down with thee into Egypt; and I will also surely bring thee up *again:* and Joseph shall put his hand upon thine eyes. 46:5 And Jacob rose up from Beer-sheba: and the sons of Israel carried Jacob their father, and their little ones, and their wives, in the wagons which Pharaoh had sent to carry him. 46:6 And they took their cattle, and their goods, which they had gotten in the land of Canaan, and came into Egypt, Jacob, and all his seed with him: 46:7 His sons, and his sons' sons with him, his daughters, and his sons' daughters, and all his seed brought he with him into Egypt.

## యాకోబు సంతానము

8 యాకోబును అతని కుమారులును ఐగుప్తునకు వచ్చిరి. ఇశ్రాయేలు కుమారుల పేళ్లు ఇవే; 9 యాకోబు జ్యేష్ఠ కుమారుడు రూబేను. రూబేను కుమారులైన హనోకు పల్లు హెస్రోను కర్మీ. 10 షిమ్యోను కుమారులైన యెమూయేలు యామీను ఓహదు యాకీను సోహరు కనానీయురాలి కుమారుడైన షావూలు.లేవి కుమారులైన గెర్షోను కహాతుమెరారి11 యూదా కుమారులైన ఏరు ఓనాను షేలా పెరెసు జెరహు. 12 ఆ ఏరును ఓనానును కనాను దేశములో చనిపోయిరి. పెరెసు కుమారులైన హెస్రోనుహామూలు. 1 3 ఇశ్శాఖారు కుమారులైన తోలా పువ్వాయోబు షిమ్రోను. 14 జెబూలూను కుమారులైన సెరెదు ఏలోను యహలేలు. 15 వీరు లేయా కుమారులు. ఆమె పద్దనరాములో యాకోబు వారిని అతని కుమార్తెయైన దీనాను కనెను. అతని కుమారులును అతని కుమార్తెలును అందరును ముప్పది ముగ్గురు. 16 గాదు కుమారులైన సిప్యోను హగ్గీషూని ఎస్బోను ఏరీ ఆరోదీ అరేలీ. 17 ఆషేరు కుమారులైన ఇమ్నా ఇష్వా ఇష్వీ బెరీయా; వారి సహోదరియైన శెరహు. ఆ బెరీయా కుమారులైన హెబెరు మల్కీయేలు. 18 లాబాను తన కుమార్తెయైన లేయా కిచ్చిన జిల్పా కుమారులు వీరే. ఆమె యీ పదియారు మందిని యాకోబునకు కనెను. 19 యాకోబు భార్యయైన రాహేలు కుమారులైన యోసేపు బెన్యామీను. 20 యోసేపునకు మనష్షే ఎఫ్రాయిములు పుట్టిరి. వారిని ఐగుప్తుదేశమందు ఓనకు యాజకుడగు పోతీఫెర కుమార్తెయైన ఆసెనతు అతనికి కనెను. 21బెన్యామీను కుమారులైన బెల బేకెరు అష్బేలు గెరా నయమాను ఏహీ రోషు ముప్పీము హుప్పీము ఆర్దు. 22యాకోబునకు రాహేలు కనిన కుమారలగు వీరందరు పదునలుగురు. 23 దాను కుమారుడైన హుషీము. 24నఫ్తాలి కుమారులైన యహసేలు గూనీయేసెరు షిల్లేము. 25 లాబాను తన కుమార్తెయైన రాహేలునకు ఇచ్చిన బిల్హాకుమారులు వీరే. ఆమె వారిని యాకోబునకు కనెను. వారందరు ఏడుగురు. 2 6యాకోబు కోడండ్రను వినాయించి అతని గర్భవాసమున పుట్టి యాకోబుతో ఐగుప్తునకు వచ్చినవారందరును అరువది ఆరుగురు. 27ఐగుప్తులో అతనికి పుట్టిన యోసేపు కుమారులిద్దరు; ఐగుప్తునకు వచ్చిన యాకోబు కుటుంబపు వారందరు డెబ్బదిమంది.

***Jacob and his family go to Egypt.*** 46:8 And these *are* the names of the children of Israel, which came into Egypt, Jacob and his sons: Reuben, Jacob's firstborn. 46:9 And the sons of Reuben; Hanoch, and Phallu, and Hezron, and Carmi. 46:10 And the sons of Simeon; Jemuel, and Jamin, and Ohad, and Jachin, and Zohar, and Shaul the son of a Canaanitish woman. 46:11 And the sons of Levi; Gershon, Kohath, and Merari. 46:12 And the sons of Judah; Er, and Onan, and Shelah, and Pharez, and Zarah: but Er and Onan died in the land of Canaan. And the sons of Pharez were Hezron and Hamul. 46:13 And the sons of Issachar; Tola, and Phuvah, and Job, and Shimron. 46:14 And the sons of Zebulun; Sered, and Elon, and Jahleel. 46:15 These *be*

the sons of Leah, which she bare unto Jacob in Padan-aram, with his daughter Dinah: all the souls of his sons and his daughters *were* thirty and three. 46:16 And the sons of Gad; Ziphion, and Haggi, Shuni, and Ezbon, Eri, and Arodi, and Areli. 46:17 And the sons of Asher; Jimnah, and Ishuah, and Isui, and Beriah, and Serah their sister: and the sons of Beriah; Heber, and Malchiel. 46:18 These *are* the sons of Zilpah, whom Laban gave to Leah his daughter, and these she bare unto Jacob, *even* sixteen souls. 46:19 The sons of Rachel Jacob's wife; Joseph, and Benjamin. 46:20 And unto Joseph in the land of Egypt were born Manasseh and Ephraim, which Asenath the daughter of Poti-pherah priest of On bare unto him. 46:21 And the sons of Benjamin were Belah, and Becher, and Ashbel, Gera, and Naaman, Ehi, and Rosh, Muppim, and Huppim, and Ard. 46:22 These *are* the sons of Rachel, which were born to Jacob: all the souls *were* fourteen. 46:23 And the sons of Dan; Hushim. 46:24 And the sons of Naphtali; Jahzeel, and Guni, and Jezer, and Shillem. 46:25 These *are* the sons of Bilhah, which Laban gave unto Rachel his daughter, and she bare these unto Jacob: all the souls *were* seven. 46:26 All the souls that came with Jacob into Egypt, which came out of his loins, besides Jacob's sons' wives, all the souls *were* threescore and six; 46:27 And the sons of Joseph, which were born him in Egypt, *were* two souls: all the souls of the house of Jacob, which came into Egypt, *were* threescore and ten.

## యోసేపు తన తండ్రిని సహోదరులను కలిసి కొనుట

28 అతడు గోషెనుకు త్రోవ చూపుటకు యోసేపునొద్దకు తనకు ముందుగా యూదాను పంపెను. వారు గోషెను దేశమునకు
రాగా29 యోసేపు తన రథమును సిద్ధము చేయించి తన తండ్రియైన ఇశ్రాయేలును ఎదుర్కొనుటకు గోషెనుకు వెళ్లి అతనికి కనబడెను. అప్పుడతడు అతని మెడమీద పడి అతని మెడ పట్టుకొని యెంతో ఏడ్చెను. 30 అప్పుడు ఇశ్రాయేలు యోసేపుతో – నీవింక బ్రదికి
యున్నావు; నీ ముఖము చూచితిని గనుక నేనికను చనిపోవుదునని చెప్పెను. 31 యోసేపు తన సహోదరులను తన తండ్రి కుటుంబపు
వారినిచూచి– నేను వెళ్లి యిది ఫరోకు తెలియచేసి, కనానుదేశములో ఉండిన నా సహోదరులును నా తండ్రి కుటుంబపు వారును
నాయొద్దకు వచ్చిరి; 32 ఆ మనుష్యులు పశువులు గలవారు, వారు గొఱ్ఱెలకాపరులు. వారు తమ గొఱ్ఱెలను పశువులను తమకు కలిగిన
దంతయు తీసికొనివచ్చిరని అతనితో చెప్పెదను. 33 గొఱ్ఱెల కాపరియైన ప్రతివాడు ఐగుప్తీయులకు హేయుడు గనుక ఫరో మిమ్మును
పిలిపించి మీ వృత్తియేమిటని అడిగినయెడల 34 మీరు గోషెను దేశమందు కాపురముండునట్లు–మా చిన్నతనమునుండి ఇదివరకు
నీ దాసులమైన మేమును మా పూర్వీకులును పశువులు గలవారమై యున్నామని ఉత్తరమియ్యుడని చెప్పెను.

***Joseph meets his father and his brethren***. 46:28 And he sent Judah before him unto Joseph, to direct his face unto Goshen; and they came into the land of Goshen. 46:29 And Joseph made ready his chariot, and went up to meet Israel his father, to Goshen, and presented himself unto him; and he fell on his neck, and wept on his neck a good while. 46:30 And Israel said unto Joseph, Now let me die, since I have seen thy face, because thou *art* yet alive. 46:31 And Joseph said unto his brethren, and unto his father's house, I will go up, and shew Pharaoh, and say unto him, My brethren, and my father's house, which *were* in the land of Canaan, are come unto me; 46:32 And the men *are* shepherds, for their trade hath been to feed cattle; and they have brought their flocks, and their herds, and all that they have. 46:33 And it shall come to pass, when Pharaoh shall call you, and shall say, What *is* your occupation? 46:34 That ye shall say, Thy servants' trade hath been about cattle from our youth even until now, both we, *and* also our fathers: that ye may dwell in the land of Goshen; for every shepherd *is* an abomination unto the Egyptians.